# అంబరాన్నంటిన బంగారు బతుకమ్మ సంబరాలు



2లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం | 7 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 5

# బజారు పాలవుతున్న.. బండ...



- సబ్సిడీ గ్యాస్ అంతా బ్లాక్ మార్కెట్లో విక్రయాలు
- ప్రభుత్వ సబ్సిడీని సొమ్ము చేసుకుంటున్న డీలర్లు
- తోపుడు బండ్ల నుండి రెస్టారెంట్ల వరకు డొమెస్టిక్ సిలిండర్ వాడకం
- పక్క దారి పడుతున్న సబ్సిడీ సిలిండర్లు
- పట్టించుకోని అధికారులు

ప్రభుత్వాలు ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు పక్కదారి పడుతున్నాయి. సామాన్యులకు అందిస్తున్న సబ్సిడీ గ్యాస్ బజారు పాలవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం గృహ అవసరాల కోసం వినియోగదారులకు వివిధ ఎల్పీజీ డీలర్ల ద్వారా అందిస్తున్న సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు పక్కదారి పడుతూ యధేచ్ఛగా బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

◆ కరీంనగర్ రూరల్, ప్రజాజ్యోతి

2లో..



## సర్వశక్తి ప్రదాయిని నమోస్తుతే...

**లలితాదేవిగా భక్తులకు దర్శనం**

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**భక్త జనసందోహంతో కిటకిటలాడుతున్న కరీంనగర్ మహాశక్తి ఆలయం**

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4వ రోజైన ఆదివారం లలితాదేవి అవతారంలో మహాదుర్గా దేవి అమ్మవారు భక్తులకు దర్శనిమిచ్చారు. దుర్గాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా గాజులతో అలంకరించడంతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అట్లాగే సరస్వతి, మహా లక్ష్మీ అమ్మవార్లను ఆలయ నిర్వాహకులు చెరుకు గడలతో అందగా ముస్తాబు చేశారు. ఆదివారం సైతం మహాశక్తి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు దూర ప్రాంతాల నుండి సైతం భక్తుల తరలివచ్చి మహాశక్తి అమ్మవార్లను దర్శించుకున్నారు. అమ్మవార్ల ఆలయంలో భవానీ మాల వేసుకున్న భక్తులతో సందడిగా మారింది. వేలాది మంది భక్తులు ఉదయం నుండి రాత్రి పొద్దుపోయే వరకు అమ్మవారి ఆలయంలోనే ఉంటూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన బంగారు బతుకమ్మ సంబరాలు





**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి:**

వైశ్య సేవా కేంద్రం, జిల్లా ఆర్యవైశ్య మహాసభ కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో అనుబంధ సంఘాల సమన్వయంతో గాంధీరోడ్‌లోని వైశ్యభవన్ లో ఆదివారం సాయంకాలం నాలుగు గంటల నుండి 9:30 వరకు బంగారు బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. వాడ వాడల నుండి , వివిధ గ్రామాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అందముగా అలంకరించిన బతుకమ్మలను తీస్కోని వొచ్చి బతుకమ్మ పాటలు, ఆటలతో కోలాటాలతో దాండియా ఆటలతో దుర్గామాత అమ్మవారిని పూజించటం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ,గంగుల రజిత, మరియు జి స్వరూప రాణి , పిట్టల వినోద శ్రీనివాస్, వంగల శ్రీదేవి పవన్, కొలిపాక అంజయ్య తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి వాసవి మాత అమ్మవారికి ,దుర్గామాత అమ్మవారికి పూలు సమర్పించి పూజలు గావించిరి. ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ నందు అతిపెద్ద పండుగగా తొమ్మిది రోజులపాటు రకరకాల పూలతో దుర్గామాతని పూజించి కొలవటం పరిపూర్ణ ఆశీస్సులు పొందటం తెలంగాణ బిడ్డలుగా మనమందరం గర్వించాలన్నారు. వైశ్య సేవా కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కన్నకృష్ణమాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను ముందు తరాలకి అందించాలి మనము ఆచరించాలి అందరి పట్ల ప్రేమ అనురాగాలతో మెలగటానికి పండుగలు ప్రతీతి అని తెలుపుతు యావత్ మహిళా లోకం ఆనందించుటకై ఈ బంగారు బతుకమ్మ సంబరాలు ఏర్పాటు చేసామన్నారు . వైశ్య సేవా కేంద్రం కల్చరల్ అండ్ డివోషనల్ కోఆర్డినేటర్ నలుమాచు చంద్రశేఖర్ మాట్లాడుతూ వైశ్య సేవా కేంద్రం నూతనపాలక వర్గం ఏర్పడిన తర్వాత మొదటిసారిగాబంగారు బతుకమ్మ సంబరాలు చేయడం చాలా ఆనందంగా ఉందని ,తీసుకొచ్చిన బతుకమ్మల్లో నుండి మొదటి ,ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సిలేషన్ బహుమతులు అందించామని ,ప్రతి పావు గంటకి ఒక లక్కీ వుమెన్ గిఫ్ట్ అందించామని, అలాగే ప్రతి ఒక ఉమెన్ కి పార్టిసిపెంట్ గిఫ్ట్ ఇచ్చామని, అనంతరం అల్పాహారం అందించామని పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళా సోదరీమణులకు ముందస్తు సద్దుల బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్ష లు తెలియజేశారు. కోస్పాన్సర్స్‌గా వ్యవహరించిన చందా న్యూరో ట్రామ కేర్ సెంటర్ డాక్టర్ చంద్ర శ్రీనివాసరావు – డా.లీల శర్వాణి, విన్నర్స్ పబ్లికేషన్స్ అధినేత పులి ప్రసన్న హరికృష్ణ, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కరీంనగర్ శాఖ చీఫ్ మేనేజర్ షరీఫ్ ,సంజయ్ మ రియు మార్కెటింగ్ టీం శ్రీనివాస్, భ్రమరాంబిక షాపింగ్ మాల్ అధినేత వెంగళ రామ్మూర్తి శ్రీదేవి గార్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశా రు. ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందించారు, అనంతరం ముఖ్య అతిథులకు సన్మానం గావించిరి. ఈ కార్యక్రమంలో వైశ్య సేవా కేంద్రం మాజీ అధ్యక్షులు పెద్ది రాములు గౌరి శెట్టి మునిందర్ బొడ్ల కృష్ణ నాగమల్ల మధుసూదన్ ప్రధాన కార్యదర్శి పెద్ది విద్యాసాగర్ ,కోశాధికారి ముస్త్యాల రమేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం ,కోశాధికారి పడకంటి శ్రీనివాస్ ,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్ ,జిల్లా ఆర్య వైశ్య మహాసభ మహిళా సంఘం అధ్యక్షురాలు చకిలం స్వప్న, పట్టణ ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు రవికంటి భాగ్యలక్ష్మి, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు సాయికృష్ణ ,పట్టణ యువజన సంఘం అధ్యక్షులు తణుకు సాయి కృష్ణ వివిధ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘాల పాలకవర్గము అధ్యక్షులు మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తా

**అర్హులైన ఫోటోగ్రాఫర్ లకు ప్రభుత్వ పథకాలు అందిస్తాం**

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**

**సుల్తానాబాద్, అక్టోబర్ 6, ప్రజా జ్యోతి**



నియోజకవర్గంలోని ఫోటో వీడియోగ్రాఫర్ల సంక్షేమానికి కృషిచేస్తానని, అర్హులైన ఫోటోలు వీడియో గ్రాఫర్లు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం నరసయ్యపల్లిలోని విజయ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సుల్తానాబాద్ మండల ఫోటో వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన మాట్లా డుతూ జిల్లా ఫోటో భవన్ నిర్మాణానికి త్వరలోనే నిధులను అందిస్తానని అన్నారు. నిరుపేద ఫోటోగ్రాఫర్లు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియోగ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పూసాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శశివర్ధన్, కోశాధికారి మేరుగు హరీష్‌లచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సిరి రవి మాట్లాడుతూ ఫోటో వీడియోగ్రాఫర్స్ ఐక్యమత్యంగా ఉండాలని అన్నారు. ఫోటో, వీడియోగ్రాఫర్ లకు జిల్లా, రాష్ట్ర అసోసియేషన్ లు అండగా ఉంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఫోటో, వీడియోగ్రాఫర్లు అందరూ కుటుంబ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఫోటో భవన్ నిర్మాణానికి నిధులు అందిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అసోసియేషన్ సభ్యులకు ఐడి కార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మహిమాల కేదార్ రెడ్డి, రాజేష్ రెడ్డి, అశోక్, ఉదయ్, ఫోటో ఫామ్ అధినేత రేకులపల్లి సుష్మ శశాంక, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్, గౌరవ సలహాదారులు కుర్మ రమేష్ బాబు, గంధం రాజేష్, బీట్ల రమేష్, యెల్ల రాజు, సంపత్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు, నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, పెద్దన్న, కిషోర్, సతీష్, న్యాయ సలహాదారులు ఆవుల శివక్రిష్ణ, పలు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారిలతో పాటు అధిక సంఖ్యలో ఫోటో, వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**హుజురాబాద్, అక్టోబర్ 6, ప్రజా జ్యోతి**

హుజురాబాద్ పట్టణంలోని నవభారతి విద్యాలయంలో 1998 – 1999 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హుజురాబాద్ లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. ఏ వ్యక్తికైనా తల్లిదండ్రులు మొదటి గురువులని తదుపరి విద్యను బోధించిన గురువు రెండవ గురువని విద్యార్థులు అన్నారు. నవ మాసాలు మోసి కనీ పెంచినది తల్లి అయితే, భాహ్య ప్రపంచాన్ని గురించి, భాష, భావన, క్రమశిక్షణ, మంచి నడవడిక తెలియజేసేది గురువు. ఈ కార్యక్రమంలో నవభారతి విద్యాలయం ప్రధానోపాధ్యాయులైన తిప్పర్తి రమణారెడ్డి వనమాల దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ప్రధానోపాధ్యాయ దంపతులను ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయ దంపతులను ఉపాధ్యాయ బృందం కూడా శాలువాతో సన్మానించి సత్కరించారు. అలాగే విద్యార్థులు కూడా ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి విద్యార్థి సాయిరి రవికుమార్ చాలా శ్రమ పడ్డాడని, విద్యార్థిని, విద్యార్థులు ఎక్కడో నలుమూలలగా ఉండే వారిని ఏకీకృతం చేసి వారి సమాచారాన్ని సేకరించి ఒక వేదిక మీద ఏర్పాటుకు కృషి చేసినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తిప్పర్తి రమణారెడ్డి, లింగారావు, శ్రీనివాస్ రెడ్డి, మొండయ్య, విడపు శ్రీనివాస్, కామారపు శ్రీనివాస్, డింగరి సుప్రసన్న కుమార్, కుడికాల సురేష్, అజ్మత్ అలీ, మాడిశెట్టి వీరన్న, కేసరి మధుకర్ రావు, రాజిరెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# బజారు పాలవుతున్న బండ

**కరీంనగర్ రూరల్, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి**



కరీంనగర్ గ్రామీణ పరిధిలో గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీలు, డీలర్లు వారి ఆర్థిక ప్రయోజనాల కోసం సబ్సిడీ సిలిండర్లను బ్లాక్ మార్కెట్కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మధ్య తరగతి ప్రజలకు అందాల్సిన సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు తోపుడు బండ్లు, హోటల్లు, రెస్టారెంట్లకు పరిమితమవుతున్నాయి. వాటికి అనుబంధంగా కొందరు పలు గ్రామాలలో బ్రాంచ్‌లను ఏర్పాటు చేసుకొని విక్రయాలు చేపడుతున్నారు. ప్రభుత్వం ప్రజలకు సబ్సిడీపై సరఫరా చేసే గ్యాస్ సిలిండర్లను అక్రమ సంపాదనే ధ్యేయంగా పలువురు డీలర్లు, హోటళ్లకు, రెస్టారెంట్లకు పెద్ద సంఖ్యలో బ్లాక్ మార్కెట్ కి తరలించి, డబుల్ రేటుకి విక్రయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామల్లోని హోటళ్ళు, రెస్టారెంట్లు, బార్లు, ఫుడ్ సెంటర్లలో ఎక్కడ చూసినా గృహ అవసరాల కోసం వినియోగించే సబ్సిడీ సిలిండర్లే దర్శనమివ్వడం గ్యాస్ డీలర్లు బ్లాక్ దందాకు అద్దం పడుతుంది.

## రవాణా చార్జీల పేరుతో అదనంగా వసూళ్లు

గ్యాస్ ఏజెన్సీల నిలువు దోపిడీకి గ్రామీణ ప్రాంతాల సామాన్య ప్రజల విలవిలలాడుతున్నారు. రవాణా చార్జీల పేరుతో సిలిండర్ పై 50 రూపాయల నుండి 60 రూపాయల వరకు అధిక ధరలు వసూళ్లు చేస్తున్నా.. అధికారులు కనీసం పట్టించుకోవడం లేదనే విమర్శలు తలెత్తుతున్నాయి. గ్యాస్ చమురు సంస్థలు ఏజెన్సీల వారీగా రవాణా చార్జీలు కలుపుకుని సిలిండర్ సప్లై చేయాలనే నిబంధనలు ఉన్నా రవాణా చార్జీలు అంటూ గ్యాస్ ఏజెన్సీలు కొత్తరకం దోపిడీకి పాల్పడుతున్నాయని ప్రజలువాపోతున్నారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సిండికేట్ లాగా ఏర్పడి రవాణా చార్జీల పేరుతో ఇష్టం వచ్చినట్లు అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని, వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు.

## అధికారుల చర్యలు శూన్యం

సామాన్య కుటుంబాలు నిత్య అవసరాలకు వాడుకునే వంట గ్యాస్ పక్కదారి పట్టి కమర్షియల్ గా వాడుతుంటే పరివేక్షించాల్సిన సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ ఏజెన్సీలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని, దీంతో గ్యాస్ అక్రమ వ్యాపారం అడ్డూ అదుపూ లేకుండా సాగుతుందనే వాదన బలంగా వినిపిస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సబ్సిడీ గ్యాస్ సిలిండర్స్ పక్కదారి పట్టకుండా చర్యలు చేపట్టాలని, అక్రమాలకు పాల్పడుతున్న ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్ఐ





**వీణవంక, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి**

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో గొట్టే పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ముఖ్యఅతిథిగా వీణవంక ఎస్సై తోట తిరుపతి హాజరై ప్రారంభించి, అక్కడున్న యువత, క్రీడాకారులు అందరితో దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ శరీర దారుఢ్యాన్ని పెంచుకోవాలని, డ్రగ్స్ నుండి గాంజాయ్ నుండి దూరంగా ఉండాలని, గ్రామాలలో డ్రగ్స్ గాని వినియోగిస్తున్నారని తెలిస్తే, పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, చెడు వ్యసనాలకు బానిసై చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కేసులు నమోదు చేసి చట్ట పరిధిలో శిక్షించబడతారని, అదేవిధంగా తెలంగాణలో రానున్న సద్దుల బతుకమ్మ వేడుకలో కానీ దసరా రోజు గాని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహిళల పట్ల, సీనియర్ సిటిజన్స్ పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని సద్దుల బతుకమ్మ దసరా పండుగలను శాంతియుతంగా, ఆనందోచాలతో జరుపుకోవాలని వీటన్నింటికీ యువత మరియు గ్రామస్తులు ఒకరినొకరు సహకరించుకుంటూ మండలానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపినారు.

## ఈత చెట్టు నుండి పడిన గీత కార్మికుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స





**జగిత్యాల, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి**

బుగ్గారం మండలం మద్దూనూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు ముంజాల మనోహర్ గౌడ్ (56) అక్టోబర్ 4 సాయంత్రం 4 గంటల సమయంలో మోఖుతాడు అదుపు తప్పడంతో జారీ క్రింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే జగిత్యాలలోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. మనోహర్ గౌడ్ కుడి భుజం నరం దెబ్బ తినడంతో శనివారం రోజున ఆపరేషన్ అయింది. గీత కార్మికుడు శాశ్వతంగా ఈత తాటి చెట్లును ఎక్కడం కోల్పోవడంతో కుటుంబం రోడ్డుమీద పడే అవకాశం ఉందని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. బుగ్గారం మండలం గౌడ సంఘం అధ్యక్షుడు మూల శ్రీనివాస్ గౌడ్, మనోహర్ గౌడ్ ను పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం ఇస్తూ గౌడ వృత్తిని ఆయన శాశ్వతంగా కోల్పోవడంతో ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని 10 లక్షల ఎక్స్ గ్రేషియా పెంచాలని ప్రభుత్వనికి సూచించారు. అయన వెంట జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యుడు సల్లూరి రాజు గౌడ్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

## పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



**జమ్మికుంట, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి**

జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు పల్లె కనకమ్మ – మొగులయ్య గౌడ్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించినట్లు పల్లె రవికుమార్ గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్ తెలిపారు... వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు మట్టిలోని మాణిక్యాల అని, దేశంలో అత్యధిక ప్రాధాన్యత గల క్రీడలలో ఉన్న క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారేనని పేర్కొన్నారు. గెలుపు ఓటమి లతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని పెంచుకోవాల ని కోరారు. క్రీడలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా పిఎంకె ఫౌండేషన్ అధినేత పల్లె ప్రభాకర్ గౌడ్ 12000 రూపాయలను, ద్వితీయ బహుమతి 8000 రూపాయలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కడవేరుగు సంపత్, గిరవేన రాజయ్య యాదవ్, గిరవేన గణేష్, తాటిగంటి వీర స్వామి, తాటిగంటి ఐలయ్య, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఈనెల 9న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల నరేష్ మాదిగ

**సుల్తానాబాద్, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి**

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు వెలబడి దాదాపు రెండు నెలలు దాటిన తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకపోవడం లేదని పెద్దపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల నరేష్ మాదిగ అన్నారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 9న పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకులతోపాటు అనుబంధ సంఘాలు మాదిగ సంఘం నాయకులు విద్యావంతులు తోపాటు సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్నకొండ సంపత్ ఆర్నకొండ ప్రసాద్ శంకర్ స్వామి పవన్ ప్రేమ్ హరీష్ మహేందర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం నెలకు 4500 రూ ఇచ్చి ఆదుకోవాలి

**సుల్తానాబాద్, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి**

ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు నెలకు 4500 అందించి ఆదుకోవాలని వేల్పుల కుమార్ స్వామి ప్రభుత్వాన్ని కోరారు. సీఐటీయూ అనుబంధ పబ్లిక్ & ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని కాట్నపల్లి గ్రామంలో ఆటో డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం పొన్నాల ఉపేందర్, అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో నూతన కమిటీ నీ అనుకున్నారు. అధ్యక్షులుగా పొన్నాల ఉపేందర్, కార్యదర్శిగా బుర్ర చిరంజీవి, కోశాధికారిగా పొన్నాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నంపెల్లి శ్రీను, రాపాక లింగయ్య, సహాయ కార్యదర్శులుగా పొన్నాల కొమురయ్య, బుర్ర శ్రీకాంత్, లతో పాటు 11 మందితో నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ జిల్లా కార్యదర్శి వేల్పుల కుమారస్వామి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు రవాణా రంగ కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారని అన్నారు. దీన్ని ఫెడరేషన్ స్వాగతిస్తుందని అన్నారు. అదేసందర్భంలో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఇప్పటికే అనేక మంది ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి, ఫైనాన్సర్ల వద్ద తెచ్చిన అప్పులు తీర్చలేక, కుటుంబాలను పోషించుకునే స్తోమత లేక ఆత్మహత్యలు చేసుకున్నారనీ అన్నారు. దీనికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. వెంటనే ఆటో డ్రైవర్లను ఆర్థికంగా నెలకు 4500 రూపాయలు జీవన బృతి కల్పించి వారిని వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లు రాకేష్, వెంకటేష్, శ్రావణ, శివ, గణేష్, ప్రశాంత్, లింగయ్య, అనిల్, ఎన్. శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కర్షక రత్న అవార్డ్ అందుకున్న యాదగిరి శ్రీనివాస్




**రామగిరి, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి**

బహుజన సాహిత్య అకాడమీ వారు 2024 సంవత్సరానికి గాను వ్యవసాయ రంగంలో కర్షక రత్న జాతీయ అవార్డు కల్వచర్ల గ్రామానికి చెందిన యాదగిరి శ్రీనివాస్ కు అందజేశారు. తిరుపతిలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ దక్షిణ భారతదేశ ఎనిమిదవ సాహిత్య సమ్మేళనం లో అందజేశారు. తాను నేర్చుకున్న చదువును సొంత పొలంలో పాటిస్తూ, భూమి సారం కాపాడుకుంటూ వారసత్వ దేశవాళీ వరి విత్తనాలను భావితరాలకు అందించాలనే తపనతో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సాగు చేస్తున్న వ్యవసాయం చాలా గొప్పదని అకాడమీ వారు ప్రశంసించారు. వ్యవసాయం శాఖలో వ్యవసాయ విస్తరణ అధికారిగా పని చేస్తూ ఉన్నత చదువులకు కొరకు దీర్ఘకాలిక సెలవులో ఉన్నప్పటికీ సహజ వ్యవసాయంలో ఈయన కృషి అభినందనీయమని వ్యవసాయంలో ముఖ్యమైన భూమిని కాపాడుతూ భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించడమే కాక ప్రస్తుత తరానికి మంచి ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా ఉండాలని.. పురుగు మందులు విష రసాయనాలు వాడకంలో నియంత్రణ పాటించాలని ప్రకృతి కాపాడితేనే అది మనలను కాపాడుతుంది అని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఛత్రపతి శివాజి యూత్ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి**

కరీంనగర్ జ్యోతీనగర్ లో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజి యూత్ అధ్యక్షులు గడమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టి. సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కళ్యాణానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ దంపతులు మంకమ్మతోట హనుమను దేవాలయం నుండి ఊరేగింపుగ వచ్చి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణం లొ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాలనీలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి భక్తిని చాటుకుంటూ కళ్యాణం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల బాబ్జి, వాయిల రాజ్ కుమార్, సాయి, విష్ణు, దుర్గామాత భక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు



# రైస్ మిల్లర్ల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



సుల్తానాబాద్ , అక్టోబర్ 6, ప్రజా జ్యోతి

సిఎంఆర్ ధాన్యం దిగుమతి విషయములో మిల్లర్ల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని సుల్తానాబాద్ రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షుడు మోరపల్లి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆయా రైస్ మిల్లుల యజమానులు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్ మిల్లర్ల అధ్యక్షుడు మాట్లాడుతూ.. సన్నరక ధాన్యం 67% అవుటన్ రానందున టెస్ట్ మిల్లింగ్ చేసి ఫైనల్ ఓ టి ఆర్ చేయాలని, సన్న ధాన్యం రా రైస్ చేయుటకు 17 ఎంసి ధాన్యం సేకరిస్తే నిలువ ఉండక చెడు వాసన వస్తుందని కావున 14% ఎంసి ధాన్యాన్ని మిల్లర్లకు సరఫరా చేయాలని, పాత బార్దన్ ఎక్కువ డ్యామేజీ ఉండడం వలన తొమ్మిది రూపాయలకే మిల్లర్లకు ఇవ్వాలని లేదా వాపస్ తీసుకోవాలని లేనియెడల బియ్యం పురుగు వచ్చి పాసింగ్ కు ఇబ్బంది అవుతుందని, ప్రస్తుత పరిస్థితులలో మిల్లర్ల ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని దీంతో బ్యాంకులు బ్యాంకు గ్యారంటీ ఇవ్వరని దీంతో చేసేదేం లేక ప్రభుత్వానికి బ్యాంకు గ్యారంటీ ఇచ్చే పరిస్థితిలో మిల్లర్లు లేరని అన్నారు. మిల్లులకు వచ్చే దాన్యం తప్పనిసరి పంపించాలని, ఏసీకే పాస్ అయిన తర్వాత బిఆర్ఐ చేసినచో మిల్లర్లకు సంబంధం ఉండకూడదని అలాగే రైస్ మిల్లుల అనేక సమస్యలు వివరించినట్లు ఆయన తెలిపారు.

# ఈ నెల 8న ఆదివరాహస్వామి హుండీ లెక్కింపు..!



రామగిరి, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి

కమాన్పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన ఆదివరాహ స్వామి ఆలయ హుండీ లెక్కింపు ఈ నెల 8న ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి కొసన కాంతారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి ఆసక్తి గల భక్తులు, ప్రజలు పాల్గొనగలరని కోరారు. కాగా గ్రామ పుర ప్రముఖులు వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు. ప్రతి మూడు నెలలకు మారు ఉండి లెక్కింపు నిర్వహించడం జరుగుతుంది.

# నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యం

**పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి**

**యువతకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తా**

**జమ్మికుంట లో పట్టభద్రులకు అవగాహన సదస్సు**

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి**





జమ్మికుంట, అక్టోబర్ 6 ప్రజా జ్యోతీ

కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాలలో రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఓటు అవగాహన సదస్సులో భాగంగా ఆదివారం జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో గుజ్జ తిరుపతిరావు ఆధ్వర్యంలో పట్టభద్రుల కు నిర్వహించిన సమావేశానికి ముఖ్యాతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి హాజరైయ్యారు..ఈ సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 2021 లోపు డిగ్రీ పూర్తయిన పట్టభద్రులు అందరూ ముందుగా ఓటర్ నమోదు చేసుకోవాలని, అలాగే గత 30 సంవత్సరాలుగా విద్యారంగంలో కృషి చేస్తున్న నాకు మీరంతా సపోర్ట్ చేయాలని, నన్ను గెలిపించినట్లయితే నిరుద్యోగుల ఉద్యోగ కల్పనలో భాగంగా ఉచిత కోచింగ్ సెంటర్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తానని, ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల కోసం సెంట్రల్ లైబ్రరీలు ఏర్పాటు చేసి దానిలో ఈ లైబ్రరీ సౌకర్యం కూడా కల్పించి నిరుద్యోగులకు అండగా నిలుస్తానని అన్నారు..ప్రశ్నించే గొంతుకతో పాటు నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం చూపే మార్గదర్శకుడిని అవుతానని, రాజకీయాలు వ్యాపారంగా మారిన ఈరోజుల్లో సేవాదృక్పథంతో ముఖ్యంగా విద్యావంతుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మండలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ అయిన పిఆర్సి అమలు , డిఏ పెంపు ,ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి సమస్యల సమస్యలను పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో పలు విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ పుల్లూ రి సంపత్ రావు, మహమ్మద్ అంకూస్, వరాల శ్రీనివాస్, నర్సింగ రావు, రహ మాన్, కొండ విజయ్, పల్లె రాంరెడ్డి, శ్రీనివాస్, తిరుప తి, రాజ శేఖ ర్, పక్రోద్దీన్,నహీం పాషా, సురేష్, అనిల్, రాజు,స్వర్ణలత,జ్యోతి రాణి,పద్మ లతో పాటు జమ్మికుంట పరిసర ప్రాంత పట్టభద్రులు సుమారు 200మంది పాల్గొన్నారు

# 130 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత




కరీంనగర్ క్రైం, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి,

డీసీఎం వ్యాన్ లో అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తుండగా టాస్క్ ఫోర్స్ విజిలెన్స్,సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ విజిలెన్స్ ఓఎస్డి ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం దుబ్బపల్లి నుంచి మహారాష్ట్రలోని సిరోంచకు అక్రమంగా తరలిస్తున్న సుమారు 130 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఆదివారం అర్నకొండలో సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకున్నట్టు తెలిపారు, ఈ బియ్యాన్ని మహారాష్ట్ర లోని సిరోంచకు అమ్మేందుకు తీసుకెళ్తున్న దుబ్బ పల్లి లో లోడ్ చేసిన మోసెస్ సిరిగిరి,మహారాష్ట్ర సిరించకు చెందిన వీరన్,వ్యాన్ డ్రైవర్ విజయేందర్ పై కేసు నమోదు చేశామని తెలిపారు,డీసీఎం వ్యానును సీజ్ చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి కాంత్,సివిల్ సప్లై ఆఫీసర్ ఉష పాల్గొన్నారు.

# చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

జమ్మికుంట, అక్టోబర్ 6 ప్రజా జ్యోతీ



చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం సంఘటన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం బూజునూరు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు బతుకమ్మ కుంట సమీపంలో వెళ్తుండగా గుర్తు తెలియని మృతదేహం నీటిలో తేలియాడుతూ కనిపించింది. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించగా, మృతదేహాన్ని బయటకు తీసి జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహం ఆనవాళ్లను చూస్తుంటే, రెండు, మూడు రోజుల క్రితమే చెరువులో పడి మృతి చెందినట్లుగా భావిస్తున్నారు. కాగా గుర్తు తెలియని మృతదేహం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రమాదవశాత్తు జరిగిందా, ఎవరైనా హత్య చేసి చెరువులో పడవేశారా అనే చర్చ కొనసాగుతోంది. కాగా మృతిని వయస్సు 35-45 మధ్య ఉంటుందని, చామన చాయ రంగులో ఉందని, కుడి చేతికి స్టీల్ కడెం, బ్లూ కలర్ ఫుల్ టీ షర్ట్ ధరించి ఉన్నాడని ఇల్లందకుంట ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు. మృతుని వివరాలు తెలిస్తే 8712670778 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకే నివేశన స్థలాలు దక్కాలి

**కరీంనగర్ జర్నలిస్టుల నివేశన స్థలాల్లో జరిగిన అక్రమాలపై గొంతు విప్పింది మేమే**

**ఆ సంఘం నేతలది ధృతరాష్ట్ర కౌగిలి**

**డబ్ల్యూజేఐ రాష్ట్ర నాయకుడు తాడూరు కరుణాకర్**

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి

అర్హులైన జర్నలిస్టులందరికీ నివేషణ స్థలాలు రావాలన్నది తమ లక్ష్యమని, అందుకోసం ఎలాంటి పోరాటాల కైనా సిద్ధమని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర నాయకుడు తాడూరు కరుణాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డులోని డబ్ల్యూజేఐ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నిలాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నివేశన స్థలాల విషయంలో అన్యాయం జరిగిన కరీంనగర్ పట్టణ జర్నలిస్టులకు తమ సంఘం అండగా ఉంటుందన్నారు. వారు చేపట్టే న్యాయపరమైన పోరాటాలకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. శాసనసభ ఎన్నికల ముందు కరీంనగర్ పట్టణ జర్నలిస్టులకు నివేషణ స్థలాల కేటాయింపులో జరిగిన అన్యాయం, అక్రమాల విషయంలో తొలుత గళం విప్పింది తానే అన్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలోని యావత్ జర్నలిస్టులకు తామే ప్రతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకుంటున్న ఒక సంఘం నేతలు కరీంనగర్ జర్నలిస్టులకు నివేశన స్థలాల కేటాయింపు విషయంలో అన్యాయం జరిగినా కనీసం ప్రశ్నించలేకపోయారని ఆరోపించారు. కళ్ళ ముందు జరిగిన అవినీతి కనిపిస్తున్నా 'ధృతరాష్ట్ర' పాత్ర పోషించిన వారి నైజం బయట పడిందని, అందుకే సదరు సంఘం నేతలను ఎవరు విశ్వసించడం లేదన్నారు. సభ్యులను తమ స్వప్రయోజనాలకు వాడుకోవడం, తద్వారా తమ పబ్బం గడుపుకోవడం ఆ సంఘం నేతలకు పరిపాటిగా మారిందన్నారు. సభ్యుల ప్రయోజనాల కోసం కొట్లాడే, వారి శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే బాధ్యత డబ్ల్యూజేఐ తీసుకుంటుందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జర్నలిస్టులు డబ్ల్యూజేఐలో చేరడం ద్వారా తమ కోసం పనిచేసే నాయకత్వానికి చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. హుజురాబాద్ జర్నలిస్టుల నివేషణ స్థలాలకు విద్యుత్ కనెక్షన్ల విషయంలో తమ పోరాటం తప్పక ఉంటుందన్నారు.

**డీజేయు నుండి...** సభ్యత్వ నమోదులో భాగంగా డెమొక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు ఆడెపు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆ సంఘానికి రాజీనామా చేసి డబ్ల్యూజేఐ సభ్యత్వం తీసుకున్నారు. తొలి రోజే సుమారు 50 మంది జర్నలిస్టులు తమ సంఘంలో సభ్యత్వం తీసుకోవడం డబ్ల్యూజేఐ నాయకత్వం పట్ల వారికి ఉన్న నమ్మకానికి నిదర్శనమని కరుణాకర్ అన్నారు.

# ఏకశిలా పాఠశాల పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

22 ఏళ్ల తరువాత కలుసుకున్న విద్యార్థులు





**జమ్మికుంట, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఏకశీల పాఠశాలలో 2001 – 2002 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పట్టణంలోని వినాయక గార్డెన్ లో, 2004 – 2005 సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సాయి జనా ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.. ఈ సందర్భంగా 22 సంవత్సరాల క్రితం విద్యాబుద్ధులు నేర్పిన గురువులని ఆహ్వానించి, విద్యార్థులు ఆత్మీయాంగ పలకరించుకుని వారు చదువుకున్న చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.. నాడు గురువులు చెప్పిన విద్యను అభ్యసించి నేడు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో స్థిరపడి తమ కుటుంబాలను పోషిస్తూ సంతోషంగా జీవిస్తున్నామంటే గురువులు నేర్పిన విద్య అని గుర్తు చేసుకున్నారు..ఈ సందర్భంగా పాఠశాల గురువులకు సన్మానం చేశారు.. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ విజేందర్ రెడ్డి,ఏకశిలా ప్రిన్సిపాల్ సమ్మయ్య, ఉపాధ్యాయులు శేషాచారి, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, మాధవి, శోభారాణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సులబ్ కాంప్లెక్సలాను ప్రారంభించేది ఎప్పుడు..?

**– కాంగ్రెస్ నాయకులు కాటం సత్యం, కండె పోశం మండిపాటు**

**రామగిరి, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి**



నిర్మాణం పూర్తయిన సులాబ్ కాంప్లెక్స్ లాను ప్రారంభించకుండా ఎందుకు కలాయపానా చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సెంటినరి కాలనీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోశంలు సింగరేణి అధికారులను ప్రశ్నించారు. ఆదివారం పన్నూర్ గ్రామ పరిధిలోని పన్నూర్ ఎక్స్ రోడ్డులో సింగరేణి ఆధ్వర్యంలో ఓసిపి – 1 2021 ప్రజా అభిప్రాయ సేకరణలో భాగంగా అప్పటి తాజా మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి అభ్యర్థన మేరకు రెమిడేషన్ ప్లాన్ క్రింద నిర్మించిన సులాబ్ కాంప్లెక్స్ లను చూపుతూ వారు విలేకరుల సమావేశం నిర్వహించి మట్కాడుతూ..గ్రామ పరిధిలో రెమిడీషన్ ప్లాన్ కింద మూడు సులాబ్ కాంప్లెక్స్ లను నిర్మాణానికి అంగీకరించి, టెండర్ ద్వారా నిర్మాణాలను సైతం పూర్తి చేసినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే ప్రారంభించడానికి సింగరేణి అధికారులు కాలయాపన చేస్తున్నారని దుయ్యాబట్టారు. నిర్మాణం పూర్తాయి నెలలు గడుస్తున్నా ప్రజాలా అవసరలా కొరకు నిర్మించిన సులబ్ కాంప్లెక్స్ ల ప్రారంభోత్సవానికి సింగరేణి అధికారులకు ముహూర్తం కలిసి రావట్లేదాని అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాలపై సింగరేణి అధికారులు అవలంబిస్తున్న నాన్చుడు ధోరణికి ఇకనైనా స్వస్థి పలికాలాన్నారు. వెంటనే జీఏం ఎన్.సుధాకర్ రావు దృష్టిసారించి బాధ్యులైన సంబంధిత సివిల్ శాఖ అధికారులు అదేశించి అతి త్వరలో సులబ్ కాంప్లెక్స్ లను వినియోగంలోకి తీసుకురావాలనీ వారు కోరారు.

# టపాసులు షాపులకు అనుమతి తప్పనిసరి

**– అనుమతి లేకుండా విక్రయాలు చేసే యజమానులపై కఠిన చర్యలు తప్పవు**

**– కోరుట్ల ఎమ్మార్వో ఇట్యాల కిషన్**





**కోరుట్ల, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి**

అనుమతి లేకుండా టపాసుల అమ్మకాలు జరిపితే కఠిన చర్య లు తప్పవని కోరుట్ల ఎమ్మార్వో ఇట్యాల కిషన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దసరా దీపావళి వేడుకలలో టపాసుల దుకాణాలు నడుపుటకు అన్ని శాఖల నుండి అనుమతులు తీసుకొని తగిన చర్యలు పాటిస్తూ టపాసులను విక్రయించాలని పేర్కొన్నారు. అలాగే అనుమతులు లేకుండా యజమానులు టపాసుల దుకాణాలు నడిపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. టపాసులను అమ్మే యజమానులు వివిధ ప్రభుత్వ శాఖల నుండి నిరభ్యంతర పత్రాలను పొందిన తరువాతే దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.దరఖాస్తులు స్వీకరణ తరువాత ఆ ప్రాంతాల్లోని భద్రతా చర్యలు పరిశీలించి అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే మున్సిపల్ ఫైర్ పోలీస్ రెవెన్యూ సంబంధిత అధికారుల నుండి తగు ప్రమాణాల ప్రకారం అనుమతిని పొంది నిర్దేశించిన ప్రదేశాల్లోనే టపాసులు అమ్మాలని అనుమతులు లేని వ్యక్తులు పేలుడు పదార్థాలను నిలువ ఉంచడం కానీ అమ్మడం గాని నేరమని అలా చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు పాటించాలని సూచించారు.

# విధి నిర్వహణలో ఆర్టీసీ డ్రైవర్ కు గుండెపోటు

**తను తనువు చాలించి 45 మంది ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన గొప్ప మహానుభావుడు**

**ప్రగాఢ సానుభూతి తెలిపిన డిపో మేనేజర్, తోటి ఉద్యోగులు**

**హుజురాబాద్, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి**



విధి నిర్వహణలో ఉండగా ఆర్టీసీ బస్ డ్రైవర్ ఒక్కసారిగా గుండెపోటుకు గుర్రై ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడం హుజురాబాద్ లో కలకలం సృష్టించింది. వివరాలు ఇలా ఉన్నాయి. హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పని చేసే ఠాకూర్ రమేష్ సింగ్ (45) గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. మృతుడు సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామానికి చెందిన రమేష్సింగ్ గత 15 రోజుల క్రితమే పరకాల ఆర్టీసీ డిపో నుండి డిప్యూటేషన్ పై హుజురాబాద్ డిపోకు వచ్చి డ్యూటీలో జాయిన్ అయ్యారు. ఆదివారం విధి నిర్వహణలో భాగంగా హుజురాబాద్ నుండి హైదరాబాదుకు బస్సు నడుపుకుంటూ వెళ్తూ.. గజ్వేల్ సమీపంలోకి వెళ్ళగానే గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే తనే గుర్తించి... ప్రయాణికులకు చెప్పడంతో..వారు 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. గజ్వేల్హాస్పిటల్ కు తీసుకువెళ్లి వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు చె ప్పారన్నారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. బస్సు నడుపుతున్న సమయంలో బస్సులో సుమారు 45మంది ఉండగా.. గుండెపోటుకు గుర్రైతున్నానని గుర్తించి.. ఎంతో చాకచక్యంగా బస్సును నిలిపివేసి తన నొప్పి ని తోటి కండక్టర్ కు, ప్రయాణికులకు చెప్పి మరి...ప్రయాణికుల ప్రాణాలు కాపాడి తను మాత్రం చనిపోవడం పలువురిని కలిచివేసింది. ప్రయాణికుల ప్రాణాలు కాపాడి తను మాత్రం ప్రాణాలు వదిలిన ఆర్టీసీ డ్రైవర్ ఠాకూర్ రమేష్ సింగ్ సేవలను ప్రయాణికులు కొనియాడారు. ఆయన మృతి పట్ల ఆర్టిసి హుజురాబాద్ డిపో మేనేజర్, ఉద్యోగులు, ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# నేతాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం



**జగిత్యాల్ , అక్టోబర్ 6, ప్రజాజ్యోతి**

రాయికల్ మండలం ,అల్లిపూర్ గ్రామం రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో శ్రీ దుర్గా దేవి 35వ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నేతాజీ యూత్ ఆధ్వ ర్యంలో అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమంలో భువనే శ్వర్ వేద పండితులు మాట్లాడుతూ దుర్గాదేవి విశిష్టత గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా "సత్తు" నియామకం

**★ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**★ నియామకం పట్ల పలువురి హర్షం**

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి:**



కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా చొప్పదండి మండలం లోని కొలిమికుంట గ్రామానికి చెందిన సత్తు మల్లయ్య (మల్లేశం )ను నియమించారు. ఈ మేరకు ఆదివారం ప్రిన్సిపాల్ సెక్రటరీ బి వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. సత్తు మల్లయ్య ప్రస్తుతం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆయన గతంలో పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసారు. సత్తు నియామకం పట్ల కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ సంస్థను ముందుకు తీసుకెళ్ళడానికి తన వంతు కృషిచేస్తానని అన్నారు. పేద విద్యార్థులకు పోటీ పరీక్షలలో విజయం సాధించేందుకు గ్రంథాలయాలు ఎంతగానో తొడ్పడుతాయన్నారు. తనను నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,సహకరించిన మంత్రులకు, పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# జయ దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఎస్ఐ కిరణ్ కుమార్

**జగిత్యాల అర్బన్, అక్టోబర్ 6, ప్రజా జ్యోతి**



జయ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో అన్నపూర్ణ దేవి అలంకరణలో నాలుగో రోజు ఆదివారం అమ్మవారు దర్శనం ఇచ్చారు. సప్తశతి పారాయణము మంత్ర పుష్పం ము నవ గ్రహ కళాశాలకు మతాలచే కుంకుమ పూజ నిర్వహించబడినది. అధిక సంఖ్యలో భక్తులు భవాని దిక్షపరులు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు తదనంతరం అమ్మవారి ప్రసాదంగా అన్నదానము పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ Si కిరణ్ కుమార్ ,జయ దుర్గ సేవ సమితి సభ్యులు భవాని దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.